క్లుప్తంగా

పేదలకు మెరుగైన వైద్య సేవలు



ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు

నిడదవోలు: పేదలకు మెరుగైన వైద్య సేవలం దించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జి.శ్రీని వాసనాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసు పత్రిని మంగళవారం ఆయన సందర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సదుపాయా లను పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రిలో నమోదవుతున్న ఓపీ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆది నారాయణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గుర్రం జేమ్స్, వైద్య సూపరింటిండెం ట్ డాక్టర్ ఏవీఆర్ఎస్ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేద పండిత సన్మాన సభ

నిడదవోలు రూరల్: తిమ్మరాజుపాలెం కోటస త్తెమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ బహుళ సప్తమిని పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు వేదసభ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మంగళ వారం ఆలయ ఈఓ బళ్ల నీలకంఠం (శివ) తెలి పారు. ఈ వేద పండిత సన్మాన సభలో అభి మానులు పాల్గొనాలని ఆయన కోరారు.

కార్మిక మండలిలో చేరండి

నిడదవోలు: పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న పెయింటర్స్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలిలో సభ్యులుగా చేరాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈయని గ్రీష్మకు మార్ కోరారు. స్థానిక ఇందిరానగర్‌లో సోమవారం అభ్యుదయ పెయింటర్స్ అండ్ ఆర్టిస్ట్ యూనియన్ సమావేశం నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు నూతంగి రమేష్, యెల్లమిల్లి వరప్రసాద్, రవ్వ సురేష్‌కుమార్, యాదాల ప్రసన్న, పాలంగి చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

108 సేవలపై అవగాహన

ఉండ్రాజవరం: అత్యవసర వాహనం 108 సేవ లపై ఆరోగ్య సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని మెడికల్ ఆఫీసర్ ఇర్ఫాన్ సయెద్ అన్నారు. ఆశా డే సందర్భంగా వేలివెన్నులో మంగళవారం ఆశ కార్యకర్తలకు, ఏఎన్‌ఎం లకు, హస్పటల్ సిబ్బందికి 108 ద్వారా సేవ లపై అంబులెన్స్ సిబ్బంది అవగాహన కల్పిం చారు. ఈఎంటీ జీఎస్ వాసు తదితరులు పాల్గొన్నారు.


ఎస్సైని కలసిన సర్పంచులు



గోపాలపురం ఎస్సైకు శుభాకాంక్షలు తెలుపుతున్న మండల సర్పంచులు

గోపాలపురం: మండలంలో వివిధ గ్రామాల సర్పంచులు కొత్తగా గోపాలపురం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.సతీష్‌కుమార్‌ను మంగళవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను ఎస్సైకు వివరిం చారు. రాత్రి సమయంలో గస్తీ ఏర్పాటు చేయాలని సర్పంచులు పఠాన్ అన్సర్‌బాషా, మేకా సతీష్, గోళ్ల కుమార్, ఇళ్ల శ్రీరామమూర్తి కోరారు.

రాధాకృష్ణుల డోలోత్సవం



కొవ్వూరులో ఉపన్యసిస్తున్న పండితులు

కొవ్వూరు: స్థానిక శ్రీరామానంద గౌడీయ మఠంలో రాధాకృష్ణుల డోలోత్సవం, శ్రీకృష్ణ జయంతి ఉత్సవంలో భాగంగా మంగళవారం శ్రీరాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. మఠం నిర్వాహకులు విబుధ వామన మహారాజు ఆధ్వర్యంలో ప్రత్యేక భజనలు జరి గాయి. రాధాకృష్ణుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉంచి భజనలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వేడుకను తిలకించారు. సాయంత్రం పండి తులు దోర్బల ప్రభాకరశర్మ, ఇనగంటి ఉమా రామారావు భాగవత ఉపన్యాసం చేశారు. 7న శ్రీకృష్ణ జయంతి మహోత్సవం, 8న నందమ హారాజు ఆనందోత్సవం జరుగనుంది.

హుండీలో సొమ్ము చోరీ

తాళ్లపూడి: వేగేశ్వరపురం ఆంజనేయస్వామి ఆలయంలో హుండీని పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు సొమ్మును అపహరించుకు పోయారు. మంగళవారం ఉదయం అర్చకుడు పెరవలి సాయి ఆలయానికి వచ్చేసరికి గేటు తీసి ఉంది. లోపల పురాతన కాలంనాటి హుం డీని పగలగొట్టి, అందులో సుమారు రూ.20 వేల నగదు చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు సాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనా ప్రాంతాన్ని తాళ్లపూడి ఎస్సై కె.వెంకటరమణ పరిశీలించారు.

గురువర్యా వందనం.. అభివందనం

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- వాడవాడలా గురుపూజోత్సవాలు



అచ్చన్నపాలెంలో ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

నల్లజర్ల: సమాజాభివృద్ధిలో గురువుల పాత్ర కీల కమని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంక ట్రావు అన్నారు. నల్లజర్ల మండలం అచ్చన్నపా లెంలోని కాకర్ల గంగరాజు కల్యాణ మండపంలో మంగళవారం ఎంఈఓ వై.సత్యనారాయణ అధ్య క్షతన గురుపూజోత్సవం జరిగింది. నియోజక వర్గంలో నాలుగు మండలాల నుంచి 500 మంది ఉపాధ్యాయులను ఆహ్వానించి మెమెంటోలతో సత్కరించారు. అలాగే 40 మందిని ఉత్తమ ఉపా ధ్యాయులుగా ఎంపిక చేసి పురస్కారాలతో ఎమ్మెల్యే సత్కరించారు. ఆయన మాట్లాడుతూ బాల్యంలో నడక, నీతి, నిజాయితీ నేర్పేది గురువేనన్నారు. క్రమశిక్షణతో పాటు విద్యాబు ద్ధులు నేర్పి ప్రగతికి సహకారం అందిస్తున్నా రన్నారు. డీవైఈఓలు తిరుమలదాసు, రామ స్వరూప, ఆయా మండలాల ఎంఈఓలు, దేవరప ల్లి, గోపాలపురం ఎంపీపీలు ఉండవల్లి సత్యనా రాయణ, కేవీకే దుర్గారావు, వైస్ ఎంపీపీ అచ్యుత శివాజీ, జెడ్పీటీసీ సభ్యులు తిగురుపల్లి శామ్యూల్, పొట్టి స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, సొసైటీ అధ్య క్షుడు కారుమంచి రమేష్, కూచిపూడి సతీష్ పాల్గొన్నారు.

దేవరపల్లి: యర్నగూడెం సెయింట్ జోసఫ్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడు సప్తాకు ఉత్తమ పురస్కారంతో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎం పీపీ కేవీకే దుర్గారావు, ఎంఈఓ తిరుమలదాస్ సత్కరించారు. రామన్నపాలెం జెడ్పీ హైస్కూ ల్‌లో మండల మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో గురుపూజోత్సవం జరిగింది. హెచ్‌ఎం పేరం రవీంద్రనాథ్‌ను సత్కరించారు. యర్న గూడెంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఊబా చంద్రరావును బ్రాంచి మేనేజరు గుడివాడ సురేంద్రకుమార్ నాయుడు సన్మానించి పురస్కారాన్ని అందజే శారు.

కొవ్వూరులో..

కొవ్వూరు: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులదేనని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జొన్నకూటి సునీత అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపా ధ్యాయ దినోత్సవం నిర్వహించారు. అనంతరం కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూ జోత్సవం జరిగింది. ప్రిన్సిపాల్ జె.సునీత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆర్.పద్మశ్రీ, ఇతర అధ్యాపకులను క్లబ్ సభ్యులు సత్కరిం చారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కలగర వెంక ట్రావు, పెనుమాక జయరాజు, ఉప్పులూరి రామ కృష్ణ పాల్గొన్నారు.

నిడదవోలులో..

నిడదవోలు: విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ ఆడిటోరియంలో గురువులను సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, రొటేరియన్లు కామిశెట్టి వెంకట సత్యనారాయణ, పోలదాసు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బొల్లా శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన వేడు కలు జరిగాయి. స్థానిక లింగంపల్లి మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో బూరుగుపల్లి సత్యనా రాయణ ఆర్థిక సహాయంతో ఉపాధ్యాయులను సన్మానించారు.

ఉండ్రాజవరం: మండల విద్యాశాఖ, గురుపూజో త్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నంబర్-1 ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ పాలాటి యల్లా రేశ్వరి అధ్యక్షతన గురుపూజోత్సవం జరిగింది. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య మాట్లాడారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీతలు ఎ.రత్నాకర్‌చౌదరి, ఎ.సూర్య కుమారి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యా యులు వి.విశ్వప్రసాద్, పి.ప్రసాద్, టి.సుభ ద్రభాను, జి.మాధవిలత, ఆనంద స్వామిలను సత్కరించారు. ఎంపీడీఓ గాదిరాజు రామకృష్ణం రాజు, సర్పంచ్ మెండే వెంకట్రావు, ఎంఈవోలు సీహెచ్ సక్సేనా రాజు, డి.శారద జ్యోత్స్న పాల్గొ న్నారు.

తాళ్లపూడిలో..

తాళ్లపూడి: స్థానిక మాంటిస్సోరీ హైస్కూల్‌లో కరస్పాండెంట్ వీవీ అనీష్ ఆధ్వర్యంలో ఉపా ధ్యాయ దినోత్సవం జరిగింది. అలాగే తాళ్లపూడి కరిబండి విద్యా సంస్థల్లో పలువురిని సత్కరిం చారు. స్థానిక విజేత హైస్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.విజయలక్ష్మి, హెచ్‌ఎం జేవీ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు. మలకపల్లి రవీంద్ర భారతి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.

నిడదవోలు రూరల్: మండల విద్యాశాఖ, టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిడదవోలు బీసీ సామాజిక భవనంలో గురుపూజోత్సవం జరిగిం ది. ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మా నించారు. ఎంఈఓలు కేఎస్‌వీ గణేష్, పి.గురు మూర్తి పాల్గొన్నారు.

చాగల్లులో..

చాగల్లు: స్థానిక అశోక్‌నగర్ ప్రాథమిక పాఠ శాలలో వేడుకలు జరిగాయి. ఉత్తమ ఉపా ధ్యాయులను ఎంఈవోలు ఖాదర్‌బాబు, సీహెచ్ సుధాకర్ సత్కరించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి పాల్గొన్నారు. చాగల్లు లయన్స్ క్లబ్ వద్ద, చంద్రవరం శాఖా గ్రంథాలయం వద్ద ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు.

పెరవలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ అధ్యక్షతన ఉపా ధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఎంఈఓలు బీబీఎస్ స్వరూప్, ఎస్.సూర్జాన్ పాల్గొన్నారు. పెరవలి, ముక్కామల గ్రంథాలయాల్లో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులు వి.శ్రీదేవి, తాయారు, పకీర్, సుబ్బరాయుడులను సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన



నిడదవోలులో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నిడదవోలు: స్థానిక ఎల్ఎల్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వ హించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సత్క రించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు నృ త్యం చేసి ఆకట్టుకున్నారు. హెచ్‌ఎం కె.కృష్ణ కుమారి పాల్గొన్నారు.



కొవ్వూరు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సునీత, హెచ్‌ఎం పద్మశ్రీలను సత్కరిస్తున్న లయన్స్ సభ్యులు



నిడదవోలులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ



ఉండ్రాజవరంలో సత్కారం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులతో ఎంపీపీ, జెడ్పీటీసీ



ఖండవల్లిలో ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ తదితరులు

సేవలే పరమావధిగా..



జంగారెడ్డిగూడెంలో సరస్వతి, సుబ్బలక్ష్మిలకు పింఛను అందజేస్తున్న వలంటీర్ రాజాసాహెబ్

నిడదవోలు రూరల్: తాడిమళ్లకు చెందిన కాసాని సర స్వతికి అనారోగ్యం కారణంగా ఏలూరు జిల్లా జంగారె డ్డిగూడెంలో కుమార్తె ఇంటికి వెళ్లింది. దీంతో తాడిమళ్ల సచివాలయ పరిధిలో వలంటీర్‌గా పనిచేస్తున్న షేక్ రాజాసాహెబ్ మంగళవారం జంగారెడ్డిగూడెం వెళ్లి సరస్వతికి వృద్ధాప్య పింఛను అందించాడు. ఆమె బాగోగులు చూసుకునేందుకు వెళ్లిన బంధువు కట్టా సుబ్బలక్ష్మికి వితంతు పింఛన్ అందించడంతో వలం టీర్ రాజాసాహెబ్‌ను సర్పంచ్ బయ్యే రాధారాణి, పం చాయతీ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అభినందించారు.

శెభాష్ రాముడు

నిడదవోలు: స్థానిక 23వ వార్డు లింగంపల్లికి చెందిన బాలుడు తిరుపతిరావు కొంతకాలంగా సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధితో బాధ పడుతున్నాడు. అతనికి ప్రతి నెలా ప్రభుత్వం నుంచి రూ. 10 వేల పింఛను అందిస్తుంది. ప్రస్తుతం హైద రాబాద్ ఆసుప త్రిలో బాలుడు చికిత్స పొందుతుండడంతో వలంటీర్ భీమడోలు రాముడు సొంత ఖర్చులతో అక్కడికి వెళ్లాడు. అక్కడ తిరుపతిరావుకు రూ. 10 వేల పింఛన్ అందించడంతో తల్లిదండ్రులు వలంటీర్ సేవలకు కృతజ్ఞతలు తెలి పారు. రాముడిని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ తదిత రులు అభినందించారు.



హైదరాబాద్‌లో బాలుడు తిరుపతిరావుకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ రాముడు

అభ్యంతరాలుంటే తెలపండి

గోపాలపురం: నియోజకవర్గంలో నాలుగు మండ లాలకు చెందిన 8,802 మంది ఓటర్ల జాబితా సవ రణ చేసినట్లు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి టీవీఎం రాజు అన్నారు. స్థానిక తహ సీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాలపురం మండలం 1,690, దేవరపల్లి 1,801, నల్లజర్ల 2,357, ద్వారకాతిరుమల మండలం నుం చి 2,954 మంది ఓటర్ల జాబితాను సర్వే చేశామ న్నారు. ఓట్ల నమోదు, తొలగింపులపై అభ్యం తరాలు ఉంటే సంబంధిత బూత్ లెవెల్ అధికారికి ఫిర్యాదు చేయాలని సూచించారు. డిప్యూటీ తహసీ ల్దార్ ఎస్.కృష్ణ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఈఆర్వో రాజు

'కంటి వెలుగు'లో ఉత్తమ సేవలు

తాళ్లపూడి: వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత కార్యక్రమంలో భాగంగా అన్నదేవరపేట పీహెచ్‌సీ పరిధిలో ఉత్తమ సేవలు అందించిన సీహెచ్ హెప్సీభానును మంగళవారం పలువురు సత్కరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి కరిష్మా బేగం చేతుల మీదుగా ఆమె ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.



ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న హెప్సీభాను

జగన్ పాలనలో అర్హులందరికీ పథకాలు

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథ కాలు అందుతున్నాయని ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. మంగళవారం స్థానిక వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్ర మంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లకు సంబంధించి 714 మందికి పత్రాలను ఎంపీ భరత్‌రామ్, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అందజేశారు. ఈ సంద ర్భంగా ఎంపీ మాట్లాడుతూ నగరంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటిం టికీ వెళ్లినప్పుడు చాలామంది పేదల కష్టాలు స్వయంగా చూసి బాధ వేసేదన్నారు. అర్హత ఉండి కూడా పెన్షన్ పొందకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వాస్తవంగా వయసు 60 దాటి ఉన్నా ఆధార్ కార్డులో తక్కువ నమోదు అవడం వల్ల పెన్షన్ వచ్చేది కాదన్నారు. ఈ ఇబ్బందులను స్వయంగా చూశాక సీఎం జగనన్నను కలిసి విషయాన్ని ప్రస్తావించామన్నారు. అర్హులైన వారిని గుర్తించి నూతనంగా ఈ పెన్షన్లు శాంక్షన్ చేయించి నట్టు చెప్పారు. ఇప్పటి వరకూ నగరంలోని 42 డివి జన్లలో 28,620 మందికి పెన్షన్లు అందుకుంటుం డగా తాజాగా మరో 714 పెన్షన్లు కలిపి 29,334 పెన్షన్లు అయ్యాయన్నారు. ఇంకా అర్హత కలిగి పెన్షన్ పొందని వారుంటే వారికీ తప్పక అందజేస్తామని ఎంపీ ప్రకటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికార దాహంతో ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నారని, ఆ మాటలను మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, శ్రీగౌతమీ జీవకా రుణ్య సంఘం చైర్మన్ బర్రే కొండబాబు, కోటిలింగే శ్వర దేవస్థానం చైర్మన్ అరిగెల బాబు, బీసీ సెల్ చైర్మన్ మజ్జి అప్పారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

కొవ్వూరు: ఆత్మీయ హితకారిణి సమాజం, కొవ్వూరు మహాజన సభ, బీజీ కృష్ణమూర్తి స్మారక సమితి, రాచర్ల ధర్మసంస్థల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం గురుపూజోత్సవం జరిగింది. పదహారు మంది విద్యార్థులకు నగదు బహుమ తులు అందజేశారు. బీజీ కృష్ణమూర్తి సార్మక సమితి ఆధ్వర్యంలో ముగ్గురు పేద విద్యార్థులకు సైకిళ్లు అందించారు. సింగిన రామారావు, కందుకూరి బాల సుబ్రహ్మణ్యం, క్రోవి ఆశాలత, సీవీ సుబ్రహ్మ ణ్యం, కోడూరి సుబ్బారావులకు స్మారక పురస్కారాలు అందించి సత్కరించారు. పన్నెం డేళ్లుగా ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు నటుడు, నిర్వాహకుడు ఎస్ఎస్ వాజ్‌పేయ్ తెలిపారు. కార్య క్రమంలో టీఎస్‌వీ రమణమూర్తి, కేఎస్ఎన్ మూర్తి, గౌరీశంకర్ షెనాయిలు పాల్గొన్నారు.

రెండోసారి ఉత్తమ అవార్డు



మంత్రి బొత్స చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న సీతారామాంజనేయులు

కొవ్వూరు: మద్దూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కట్టుంగ సీతా రామాంజనేయులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పురస్కా రాన్ని దక్కించుకున్నారు. మంగళ వారం విశాఖపట్నం ఆంధ్ర యూని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనా రాయణ చేతుల మీదుగా పురస్కా రాన్ని అందుకున్నారు. అవార్డుతో పాటు రూ.20 వేల నగదు పారితోషికం అందజేసినట్లు ఆంజనే యులు తెలిపారు. 2019లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా మొదటి సారి రాష్ట్ర స్థాయి అవార్డు పొందినట్లు ఆయన వివరించారు.

సదస్సుకు తరలిరావాలని పిలుపు

నిడదవోలు రూరల్: దళితులు, ఆది వాసీలు, ముస్లిం, క్రైస్తవులపై హిం దూ మతోన్మాద శక్తులు చేస్తున్న దాడులకు నిరసనగా 10న పల్నాడు జిల్లా నరసరావుపేట ఎన్జీఓ భవనం లో జరిగే రాష్ట్ర సదస్సుకు తరలిరా వాలని కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మెరిపే జాన్‌రాజ్, ప్రధాన కార్య దర్శి గెడ్డం రవీంద్రబాబు పిలుపు నిచ్చారు. సమిశ్రగూడెం చెర్వు గట్టు వద్ద కేఎన్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముప్పిడి కుమార్ అధ్య క్షతన రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. నాయకులు దిద్దే నానిబాబు, సిర్రా బుల్లియ్య, ఎస్‌కే చంద్రకుమార్, వర్ధనపు సురేంద్ర, సనమండ్ర వెంకట్రావు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నల్లజర్ల: పౌష్టికాహారంతోనే చిన్నారులు, గర్భి ణులు, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి వైబీటీ సుందరి అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం అనంతపల్లి, చీపురుగూడెం, ఘంటా వారిగూడెంలలో పౌష్టికాహారం ప్రాధాన్యంపై అవ గాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ మన పెరట్లో పెంచు కునే తాజా కూరగాయలే పౌష్టికాహారం అన్నారు. కూరగాయలు, ఆకుకూరలలో సూక్ష్మ పోషకాలైన విటమిన్లు, ఖనిజాలు ఉంటాయన్నారు. వారంలో మూడు రోజులు కచ్చితంగా ఆకుకూరలు తీసుకో వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇంటికే అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు కమలకుమారి, మల్లిక రాంబాబు, సుభాషిణి, సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, కృష్ణవేణి, హారతి తది తరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి వైబీటీ సుందరి అన్నారు. దేవరపల్లిలోని గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటైన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల వద్ద వారోత్సవాలు, మాసోత్సవాలు నిర్వ హిస్తున్నామన్నారు. ప్రథమ్ సంస్థ కోఆర్డినేటర్ కృ ష్ణ, సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఎంఎస్‌కే భార్గవిరేఖ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ సుందరి

నేత్రదానంపై అవగాహన పెంచుకోండి

చాగల్లు: ఓ మనిషి మరణాంతరం అతని కార్ని యాల ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రియ అన్నారు. జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల్లో చాగల్లులో మంగళవారం అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేత్రదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. 8వ తేదీ వరకూ ఈ ఉత్సవాలు నిర్వహిస్తామ న్నారు. ఓపీ గురుస్వామి, సీహెచ్‌ఓ సుధీర్, ఆశా నోడల్ ఆఫీసర్లు షేక్ జామిలా, ఎస్ఎల్‌కే ప్రభావ తి, ఎంపీహెచ్ఏఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చాగల్లులో నేత్రదానంపై అవగాహన ర్యాలీ